# మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

మఠంపల్లి, నవంబర్ 23 : హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు మండలవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, జడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీపీ కొండానాయక్, సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ పట్టణంలో గురువారం నిర్వహించిన మంత్రి కేటీఆర్ రోడ్ షోకు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుర వీధుల్లో భారీ స్థాయిలో బైక్ ర్యాలీ తీశారు. జై కేసీఆర్.. జై కేటీఆర్.. జై సైదన్న నినాదాలతో మార్మోగాయి. ప్రధాన రహదారి మొత్తం గులాబీమయంగా మారింది. తరలివెళ్లిన వారిలో బీఆర్‌ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు కొణతం సత్యనారాయణరెడ్డి, అరిబండి సురేశ్‌బాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతీ భిక్షం, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మత్స్య శాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, పట్టణ, మండల మహిళా అధ్యక్షురాలు కట్టా కళావతి, సావిత్రి, పీఏసీఎస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


నేరేడుచర్ల నుంచి మంత్రి కేటీఆర్ రోడ్ షోకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మఠంపల్లి నుంచి కేటీఆర్ రోడ్‌షోకు వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


గరిడేపల్లి : పొనుగోడు నుంచి హుజూర్‌నగర్‌లో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కోదండ రామాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## పేదల బాధలు తీరాలంటే బీఆర్‌ఎస్‌నే గెలిపించాలి

- గరిడేపల్లి మండలంలో

**బీఆర్‌ఎస్ నాయకుల విస్తృత ప్రచారం**

గరిడేపల్లి, నవంబర్ 23 : పేదల బాధలు తీరాలంటే బీఆర్‌ఎస్‌కే ఓటేసి గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. మండల కేంద్రంతో పాటు కోదండరామాపురం, కీతవారిగూడెం, శీత్లా తండా, పొనుగోడు, రాయినిగూడెం గ్రామాల్లో గురువారం వారు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో సబ్బండ వర్గాల వారు సంతోషంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సైతం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధికి మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధికార ప్రతినిధి రాం సైదులు, బెక్కం విజయ్‌కుమార్, కీత రామారావు, ఎంపీటీసీ కడియం స్వప్న, నాయకులు వెన్న రవీందర్‌రెడ్డి, మచ్చ మురళి, మచ్చ రమేశ్, ఆయా గ్రామ అధ్యక్షులు చామకూరి అంజి, ప్రదాని సైదులు, ఎం.వెంకటేశ్వర్లు, రాంబాబునాయక్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి నుంచే ఓటేసిన వృద్ధులు, వికలాంగులు

మునగాల, నవంబర్ 23 : ప్రస్తుత ఎన్నికలో వృద్ధులు, వికలాంగులు ఇంటి నుంచే ఓటు వేసేలా ఎలక్షన్ కమిషన్ కల్పించిన అవకాశాన్ని మండలంలో ఓటర్లు గురువారం వినియోగించుకున్నారు. పోలింగ్ అధికారి రావూరి భాస్కర్ మాట్లాడుతూ ఇంటి నుంచి ఓటు వేసేందుకు ముందుగా పాం-డీ-12ను ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మండలవ్యాప్తంగా 50మందికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వెబ్‌కాస్టింగ్ అధికారి సైదులు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలింగ్ ఏజెంట్లు ఉడుం కృష్ణ, నవీన్‌రెడ్డి, డీఎల్‌ఓలు సంధ్యారాణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## FORMAT C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **SAIDIREDDY SHANAMPUDI, H.No:2-53, Main Road, Gundlapally (Vill), Mattampally (Mdl).,Suryapet Dist-508204**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023**

Name of Constituency : **89-HUZURNAGAR ASSEMBLY CONSTITUENCY**

I **SAIDIREDDY SHANAMPUDI** a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Pending Criminal Cases | | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| Sl. No. | Name of Court | Case No. and Status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & Punishment imposed |
| 1. | Spl.JFMC for Excise Cases, Hyderabad | FIR No:32/2020 Nereducharla PS CC no. 671/2022 Pending | U/s. 186 & 427 IPC & Sec 3 PDPP Act. Obstruction & Mischief causing damage to public property | NA | NA |
| 2. | Spl.JFMC for Excise Cases, Hyderabad | FIR No:270/2019 Garidepally PS CC no. 664/2022 Pending | U/s. 353 & 504 IPC Deterning public servant & Insult | NA | NA |
| 3 | Spl.JFMC for Excise Cases, Hyderabad | FIR No:237/2019 Huzurnagar PS CC no. 645/2022 Pending | U/s. 341 & 188 IPC & Sec.30 of Police Act. Disobedience & Wrongful restraint | NA | NA |
| 4 | Judicial First Class Megistrate Huzurnagar | FIR No:216/2018 Garidepally PS CC no. 53/2019 Pending | U/s. 188 IPC & Sec.30 of Police Act. Disobedience | NA | NA |
| 5 | Spl.JFMC for Excise Cases, Hyderabad | FIR No:200/2018 Nereducharla PS CC no. 669/2022 Pending | U/s. 188 IPC Disobedience | NA | NA |

In the case of election to council of States or election to Legislative council by MLAs/ mention the election concerned in place of name of constituency.


రామాపురం సరిహద్దులో వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

## కోదాడ సరిహద్దు చెక్‌పోస్టును ఎస్పీ పరిశీలన

కోదాడ రూరల్, నవంబర్ 23 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఎస్పీ రాహుల్ హెగ్డే గురువారం పరిశీలించారు. అనంతరం కోదాడ మండలం రామాపురం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, 24గంటలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీరి వెంట డీఎస్పీ ప్రకాశ్, ఎస్‌ఐలు ఉన్నారు.

### మేళ్లచెర్వు పోలీస్‌స్టేషన్ సందర్శన

మేళ్లచెర్వు : ఎన్నికల వేళ అక్రమ రవాణా జరుగకుండా సరిహద్దు వెంట పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. ఎన్నికల బందోబస్తు యాక్షన్ ప్లాన్ పరిశీలనలో భాగంగా గురువారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. మండల సరిహద్దు మ్యాప్‌తో పాటు ఎన్నికల రూట్‌మ్యాప్‌ను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. రెవెన్యూ, ఫారెస్ట్, ఎక్సైజ్, ఐటీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆయన వెంట కోదాడ డీఎస్పీ ప్రకాశ్, రూరల్ సీఐ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్‌ఐ సురేశ్ ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో వైద్యశిబిరం

మిర్యాలగూడ, నవంబర్ 23: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం అపోలో రీచ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గైనకాలజీ, పల్మనాలజీ, పీడియాట్రిక్ విభాగాలకు చెందిన డాక్టర్లు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో 400 మంది బాలికలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు.